# నవభూమి

## తెలంగాణ అనుబంధం

07 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in




## వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపుదలకు

# కేబినెట్ ఆమోదం

- స్థానికంతోపాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42%
- రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ
- టీటీడీ తరహాలోనే యాదగిరిగుట్టకూ ట్రస్టు బోర్డు
- 10,954 గ్రామ పాలన అధికారుల నియామకం
- తెలంగాణకు పర్యాటక పాలసీ.. ఐదేళ్లకు ఆమోదం
- కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది. అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను విలేకరులకు వెల్లడించారు.

**ఎస్సీ వర్గీకరణపై ముసాయిదా బిల్లు**

"ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. గత శాసన సభలో (2017) 37 శాతంతో పెట్టినబిల్లును వాపసు చేయాలని నిర్ణయించామని తెలిపారు.

**'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)' ఏర్పాటు**

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ 'ఫ్యూచర్ సిటీ'గా ప్రకటించడం జరిగిందని, ఈ ప్రాంతంలోని ఏడు మండలాలు, 56 గ్రామాలను కలిపి 'ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ)'గా ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. నాగార్జున సాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యలో ఉన్న దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ 56 గ్రామాలతోపాటు ఇదివరకు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఎఫ్‌సీడీఏకు బదిలీ చేయడం జరిగింది. దీనికి 90 పోస్టులను మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది. హెచ్‌ఎండీఏ పరిధిని రీజినల్ రింగు రోడ్డు దాటి 2 కిలోమీటర్ల బఫర్ జోన్ వరకు విస్తరించడం జరిగింది. అంటే... 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామ పంచాయతీలు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉంటాయి. మరో 332 రెవెన్యూ గ్రామాలు హెచ్‌ఎండీఏ పరిధిలోకి రాబోతున్నాయి" అని వివరించారు.

**మహిళా గ్రూపుల్లో సభ్యుల అర్హత వయసు పెంపు**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న చిత్తశుద్ధితో ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద 'ఇందిరా మహిళా శక్తి పాలసీ-2025'ని క్యాబినెట్ ఆమోదించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి భద్రత, సహాయాన్ని అందించారో అదే మాదిరిగా ఇప్పుడు వారి అభివృద్ధి కోసం పాలసీని తెస్తున్నామన్నారు. "గతంలో గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలను సెర్ప్ కింద, పట్టణ ప్రాంత మహిళా సంఘాలను మెప్మా కింద పెట్టారు. ఇకపై రాష్ట్రంలో ఈ మహిళా సంఘాలన్నీ ఒకే గొడుగు కింద ఉండాలని నిర్ణయించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల్లో గతంలో 60 ఏళ్లకే సభ్యులకు రిటైర్మెంట్ ఉండేది. దీనిని 65 సంవత్సరాలకు పొడిగించాం. గతంలో 18 ఏళ్లు నిండినవారికే సభ్యులుగా చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు దీనిని 15 ఏళ్లకు కుదించాం. అంటే... 15 ఏళ్ల నుంచి 65 ఏళ్ల మధ్య వయసువారు మహిళా శక్తి గ్రూపుల్లో సభ్యులుగా ఉండొచ్చు" అని వివరించారు.

"కేంద్ర ప్రభుత్వం దురాలోచనతో లోక్‌సభ నియోజక వర్గాలను పునర్విభజన చేయాలని అనుకుంటోంది. ఉత్తరం, దక్షిణం అనే భావనతో దక్షిణాదికి నష్టం చేయాలని యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆలోచనపై చర్చించాలని, పునర్విభజనను పక్కాగా చేపట్టాలన్న డిమాండ్‌తో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు.,

## మహిళా శక్తికి

# అరుదైన గౌరవం

- మైనింగ్‌లో సత్తా చాటిన అతివలకు సన్మానం
- హాజరైన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్ర స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే
- సింగరేణి సంస్థ సీఎం డిఎన్ బలరామ్ ఆధ్వర్యంలో

సింగరేణిలో మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ




**కొత్తగూడెం మార్చి 6 నవభూమి ప్రతినిధి:**-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొగ్గు గనుల్లో పనిచేస్తూ ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ఉత్తమ మహిళా ఉద్యోగులు, అధికారులను హైదరాబాద్ లో గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క ), సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో సింగరేణి సంస్థలో మైనింగ్ అధికారులుగా భూ గర్భ గనుల్లో విధులు నిర్వర్తిస్తున్న మైనింగ్ అధికారులు అంబటి మౌనిక (పీవీకే 5 ఇంక్లైన్), అల్లం నవ్య శ్రీ (జీడీకే 11 ఇంక్లైన్)లను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేస్తున్న మహిళా అధికారులను సీఎండీ ఎన్.బలరామ్ ప్రశంసించారు. భవిష్యత్ లో సింగరేణి లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు.



# వృద్ధ కళాకారులకు నెల నెల పెన్షన్ అందడం లేదు: కళాకారుడు మంగలి నారాయణ



వీపనగండ్ల మార్చి 7 నవభూమి :- ఉగాది పండుగ పర్వదినానికి కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందేమోనని వీపనగండ్ల గ్రామానికి చెందిన వృద్ధ కళాకారుడు మంగలి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.గత నాలుగు నెలల నుండి కళాకారులకు పెన్షన్ డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, పెన్షన్ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరిగిన తమకు తెలియదు అంటూ సమాధానం ఇస్తున్నారని వాపోయాడు. వృద్ధాప్యం తోడు కావడంతో ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయని, నెల నెల పెన్షన్ డబ్బులు రాకపోవడం వల్ల మందులు కొనటానికి డబ్బులు కూడా లేవని,పాలకులు,ప్రభుత్వ అధికారులు వృద్ధ కళాకారులపై దయతలచి ఇప్పటికైనా పెన్షన్ డబ్బులు మంజూరు చేయాలని వృద్ధ కళాకారుడు మంగలి నారాయణ కోరారు.

# రామగిరి మండలంలో ఘనంగా బీజేపీ విజయోత్సవ వేడుకలు



రామగిరి మార్చి 06 నవభూమి: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు ఎమ్మెల్సీ సీట్లను బిజెపి గెలవడంతో రామగిరి మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించిన మరియు ధర్మం వైపు నిలిచిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది బీజేపీ కార్యకర్తల విజయమేనని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని, ఢిల్లీయే కాదు ఇప్పుడు గల్లి గల్లి లో బిజెపి విస్తరిస్తుందని చెప్పడానికి ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులే గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని తెలంగాణ ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, మహిళా నాయకురాలు రొద్ద వరలక్ష్మి, నాయకులు కొత్త కమలాకర్, చిదురాల శివ, కందుల రమేష్, గసిరెడ్డి నాగరాజు, నాంసాని మహేష్, ఇరుగురాళ్ల సంపత్, కన్నూరి మోహన్, సాయిరాం మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు భరించలేక రేషన్ డీలర్ ఆత్మహత్య

చేగుంట మార్చి 7 నవభూమి:-ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన రేషన్ డీలర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్దూరి ప్రభాకర్ (37) రెడ్డిపల్లి కాలనీలో రేషన్ డీలర్ గా పనిచేస్తున్నాడు. ఈనెల రెండవ తేదీ ఆదివారం అత్తగారిల్లు అయిన పెద్ద శివనూర్ గ్రామానికి భార్య విజయతో కలిసి వెళ్లాడు. రేషన్ బియ్యం పంపిణీ ఉందని మరుసటి రోజు రెడ్డిపల్లి కాలనీకి వెళ్లిపోయాడు. ఈనెల 5వ తేదీ రాత్రి ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందిన విషయాన్ని మరిది సుధాకర్ వదిన విజయకు తెలపడంతో రెడ్డిపల్లి కాలనీకి వచ్చి పరిశీలించారు. మృతుడు ప్రభాకర్ భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు

# మహిళా సదస్సును విజయవంతం చేయండి

## టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత



మహబూబాబాద్ టౌన్ మార్చి 06,నవభూమి:అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత పిలుపునిచ్చారు. మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను టి పి టి ఎఫ్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్త్రీ సామాజిక, ఆర్థిక, రాజకీయ చిత్రపటంలో వ్యవస్థాపరమైన చెప్పుకోదగ్గ మార్పులు కనిపిస్తున్నాయని, దీని వెనుక దశాబ్దాల పోరాటాలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఈ మార్పులు కేవలం బాహ్య పరమైనవేనని, ఇదంతా ఒక మిథ్య అని పేర్కొన్నారు. స్త్రీలు వ్యక్తిగతంగా లింగ వివక్షకు గురికాకుండా సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంలో వ్యవస్థాపరమైన మార్పులు వచ్చినప్పటికీ ఇంకా పని ప్రదేశాలలో మహిళలకు సురక్షిత వాతావరణం లేదని, పని వేళల్లో, రవాణాలో మహిళలు సాఫీగా ఉద్యోగం చేసే, ప్రయాణించే పరిస్థితులు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్త్రీ అభివృద్ధే దేశాభివృద్ధి అనే నినాదంతో మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఒక సామాజిక బాధ్యతగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రజల ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు రాచకొండ ఉపేందర్, సీనియర్ కార్యకర్తలు సోమ విష్ణువర్ధన్, కె గిరిజ, బి అంజయ్య, గణపురం బిక్షపతి, సజ్జనము విద్యాసాగర్, గుండ్ల విజయ్ కుమార్, కే వెంకటేశ్వర్లు, తీగల రమేష్, గునిగంటి శ్రీను, వివిఎండి రఫిక్, జి సరిరాం, బి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు

# నోటు బుక్కులు, పెన్నులు అందజేసిన అర్చక దంపతులు



రామగిరి మార్చి 06 నవభూమి:-రామగిరి మండలం పన్నూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని ఆరు నుంచి పదవ తరగతి వరకు సుమారు 205 మంది పేద విద్యార్థినిలు చదువుతున్న పాఠశాలను సందర్శించిన భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి-మాధవి దంపతులు విద్యార్థులందరూ మంచి జ్ఞానం సంపాదించి పరీక్షల్లో అత్యుత్తమ గ్రేడులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తూ సెంటినరీ కాలనీ లోని భద్రకాళి ఆలయంలో పూజ చేసిన బుక్కులు, పెన్నులను, అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన స్వీటు అందజేశారు. ప్రతి విద్యార్థికి హైస్కూల్ దశలో నేర్చుకున్న క్రమశిక్షణ విద్య ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని, అమ్మవారి ఆశీస్సులతో అందరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా అందరిని దీవించుతూ నోటుబుక్కులు, పెన్నులు, స్వీటు అందజేశారు. విద్యార్థులందరికీ అన్ని సౌకర్యాలతో పాటు, మంచి చదువు నేర్పుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరో 14 రోజులలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి దాయక సందేశాన్నిస్తూ 10 గ్రేడ్ సాధించేవరకు కష్టపడి చదవాలని కోరారు. వారికి అన్ని విధాలకు సహాయ పడుతూ, మంచి చదువు నేర్పుతున్న ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించి, అమ్మవారి ప్రసాదంగా పెట్టిన పండ్లు అందజేశారు. పాఠశాలలో సహాయకులుగా పనిచేస్తున్న వారందరికీ అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. పాఠశాల ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ పిల్లలకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి వారిలో చదువుపై మరింత శ్రద్ధ కలిగేలా కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు, శైలజా రామయ్యర్

# పెళ్లి రోజు సందర్భంగా పరీక్ష సమగ్ర పంపిణీ

- నిరంతరం విద్య కోసం ఆలోచించే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి






రామగిరి మార్చి 06 నవభూమి:-తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ల శ్రీధర్ బాబు శైలజ రామయ్యర్(ఐఏఎస్ ) పెళ్లి రోజు సందర్భంగా అర్జీ-3 జీఎం ఆఫీస్ నందు పనిచేసే ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ బెల్లం శ్రీనివాస్ జ్యోతి దంపతుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీని చందనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి మరియు కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే గొప్ప వ్యక్తి అని, అనేక విద్య సంస్థలు ఏర్పాటుకు కృషి చేస్తూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ విద్య, ఉపాధి రంగంలో అనేక అవకాశాలు మెరుగుపరచడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఉండడం చాలా గొప్ప విషయమని, దంపతులు ఇద్దరు ప్రజాసేవలో ఉండడం మన అదృష్టమని తెలిపారు. పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం, పాఠాలను కేవలం చదవడం కాకుండా దాని యొక్క భావాన్ని, సారాంశాన్ని అర్థం చేసుకుంటే పరీక్షలు రాయడానికి సులువుగా ఉంటుందని, మనం తీసుకునే నిర్ణయాలే మన జీవితాన్ని నిర్ణయిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏలువక ఓదెలు, లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్ల కొరకు కౌన్సిలింగ్



**రామగిరి మార్చి 06 నవభూమి:**-సింగరేణి సంస్థ సిఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-2 ఏరియా, జీడీకే 11 ఇంక్లైన్ మరియు ఓసిపి-1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 127 మంది హాజరైనారు అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డి వై పి ఎం వేణుగోపాల్, మరియు క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జయ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మార్చి 6 (నవభూమి)** :ఈ రోజు తొర్రురు మండలంలోని శ్రీనివాస్ గార్డెన్లో తొర్రురు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి గారి కూతురు వివహామహెూత్సవా వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిమండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు

# టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన అయిత పరంజ్యోతి




**చేగుంట మార్చు 7 నవభూమి:**-చేగుంట మండల కేంద్రంలో ని మక్కరాజుపేట రోడ్డు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా శ్రీ భవాని టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన అయిత పరంజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన ఆహార అందించి మంచి లాభాలతో దినదిన అభివృద్ధి పొందే విధంగా చూడాలని యజమానికి తెలిపారు ఈ కార్యక్రమంలో అయితే పరంజ్యోతి రఘురాములు శ్రీ భవాని టిఫిన్ సెంటర్ యాజమాన్యం సభ్యులు నరసింహులు మహేష్ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారత కోసం

# తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహిళా సదస్సు

**మహబూబాబాద్ టౌన్ / మహమ్మద్ అక్బర్ , మార్చి 6, నవభూమి:** ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రంగాల్లో ముందుకు వస్తున్నప్పటికీ, ఇంకా సమాజంలో వారి సాధికారతను పూర్తిగా సాధించలేకపోతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. సమానత్వం కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాడుతుండగా, కొంతమేరకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పురోగతి సాధించినా, వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉంది. నేటికీ మహిళలు తమ హక్కులను పూర్తిగా వినియోగించుకునే స్థితికి రాలేదని, ఉద్యోగ విభాగాల్లో పురుష ఆధిపత్యం కొనసాగుతూనే ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో మహిళలకు పూర్తి స్థాయిలో భద్రత లభించడంలేదు. పని గంటల్లో సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో పాటు రవాణా సౌకర్యాలు కూడా భద్రంగా లేవు. కోల్కతా, ఢిల్లీ, దిశా వంటి అత్యాచార ఘటనలు రాత్రి వేళల్లో మహిళలు ఉద్యోగాలు చేయడం ఎంత భయంకరమైనదో సూచిస్తున్నాయి. మహిళా ఉద్యోగులకు భద్రత, వేధింపులపై చట్టాలు ఉన్నప్పటికీ, అవి సరైన విధంగా అమలవడం లేదు. ఈ నేపథ్యంలో, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 8, 2025న మహిళా సదస్సును నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మహిళల సమస్యలు, మహిళా సాధికారత, భద్రత, విద్య, ఉద్యోగ హక్కులు వంటి అంశాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ సదస్సు ద్వారా మహిళల సాధికారతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సదస్సు మార్చి 8, 2025న మహబూబాబాద్‌లోని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భవన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అధ్యక్షత వహించనున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు పాల్గొననున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరగనున్న మహిళా సదస్సులో ముఖ్యాంశాలు చర్చించనున్నారు. సీనియర్ నాయకురాలు కె. గిరిజ, రచయిత, విశ్రాంత అదనపు కార్యదర్శి జూపాక సుభద్ర "దశాబ్దాల పోరాటాలు - మహిళాభ్యుదయ పరిణామాలు" అనే అంశంపై ప్రసంగించనున్నారు. తెలంగాణలో మహిళల సాధికారతను పెంపొందించే మార్గాలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. మహిళల కోసం సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగినప్పటికీ, పురుష ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. మహిళా ఉద్యోగులు వేధింపులకు గురికావడం, భద్రతా లోపం ఇంకా ఉన్న సమస్యలు. మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించేందుకు ప్రభుత్వ చర్యల అవసరం. మహిళా సంక్షేమం కోసం బడ్జెట్ లోపాన్ని తగ్గించి, మరిన్ని నిధులు కేటాయించాలి. లైంగిక దాడులు, వేధింపులపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపర్చడం. ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా బాను, రాష్ట్ర కౌన్సిలర్ అయిలబోయిన సువర్ణ, సీనియర్ నాయకురాలు కె. గిరిజ, రచయిత మరియు విశ్రాంత అదనపు కార్యదర్శి జూపాక సుభద్ర తదితరులు పాల్గొననున్నారు. సమానత్వం కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా, ప్రభుత్వం ఇప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక చట్టాలు, వేధింపుల నివారణకు కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. స్త్రీ రక్షణార్థం కేటాయించిన బడ్జెట్‌ను పెంచి, మహిళా సాధికారతకు మరింత ప్రోత్సాహం అందించాలి. మహిళా సాధికారతపై కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజం కూడా చైతన్యవంతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. లైంగిక దాడులు, వేధింపులు, వివక్షను నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. కుటుంబ స్థాయిలోనే బాలికలకు నడిచే మార్గం సులభతరం చేయాల్సిన అవసరం ఉంది. ఈ సదస్సును విజయవంతం చేయాలంటే, మహిళలు, పురుషులు కలిసి మహిళా సాధికారతపై చైతన్యంతో ముందుకు రావాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అభిప్రాయపడుతోంది. మహిళల భద్రత, వారి హక్కుల కోసం ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరుతోంది. ఈ మహిళా సదస్సు ద్వారా సమాజంలో స్త్రీ సాధికారతపై అవగాహన పెరిగి, మహిళల హక్కుల కోసం మరింత చైతన్యం కలుగుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భావిస్తోంది.

# మహిళలకు ఆటల పోటీలు



**రామగిరి మార్చి 06 నవభూమి:**-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సభ్యులకు, కాలనీ మహిళలకు గురువారం నాడు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా కేంద్రం నందు నిర్వహించిన క్విజ్ మరియు ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో మహిళలను ప్రోత్సహించడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు మార్చి 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి ప్రీతి, సేవ కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, నిర్వాహకులు మహేందర్, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

- పేదలకు సహాయం చేయడం కోసం రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ
- వీరగోని సంతోష్ గౌడ్

**రామగిరి మార్చి 06 నవభూమి:**-హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న లద్నాపూర్ గ్రామ నివాసి తంగళ్ళపల్లి రాజేందర్ లిఖిత సింగరేణి యువ బలగం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై వారి పెళ్లి రోజు సందర్భంగా సహాయం చేయాలని నిర్ణయించుకుని సింగరేణి యువ బలగం ప్రతినిధి వీరగోని సంతోష్ గౌడ్ ను సంప్రదించగా వారు వెంటనే సభ్యులతో చర్చించి లద్నాపూర్ గ్రామానికి చెందిన జహర అనే మహిళకు రాజేందర్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సింగరేణి యువ బలగం ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు వస్తున్న స్పందన హర్షించదగిన విషయం, రాబోయే రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని కార్యక్రమాలను మీ అందరి ముందుకు తీసుకొస్తామని అలాగే మేము చేస్తున్న కార్యక్రమాలను



ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తు మరింత దాతలు స్పందించే విధంగా ప్రోత్సహిస్తున్న విలేకర్ మిత్రులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేకల మారుతి యాదవ్, మండ సురేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, అత్తే బాబు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

నవభూమి



# నూతన వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ ఎంపీపీ దంపతులు



**చేగుంట మార్చు 7 నవభూమి:**–చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి యాదగిరి మనెమ్మ ల కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిచేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌లి, తలారి శ్రీను తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 6( నవభూమి):** రాయపర్తి మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన దొమ్మటి పద్మ–నారాయణ గౌడ్ కుమారుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రాజేందర్ గౌడ్ –సుప్రియ ల  వివహమహొత్సవా వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన. మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్‌లి,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెరకళ్యాణ్ గౌడ్, మండల కిసాన్ సేల్ అధ్యక్షులు చెరుకూరి నాగేశ్వరరావు, మండల ముఖ్య నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి,చెవ్వ కాశి నాదంలి గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్యలి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ మండల యూత్ నాయకులు చంద్రమౌళి మరియు స్థానిక  నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం ఎంపీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 06 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని  ఎంపీపీ కార్యాలయంలో  పంచాయతీ కార్యదర్శులకు మరియు ఈజీఎస్ సిబ్బందికి ఎంపీడీవో మధుసూదన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల తుది జాబితాను తయారు చేయాలని, వేసవి కాలం దృష్ట్యా  గ్రామాలలో మంచినీటి కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, మరియు ఈజీఎస్ పనులలో ఉపాధి కూలీల హాజరు శాతం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ సతీష్ రెడ్డి, ఏపీ ఓ జీనత్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు





# మంథని జేఎన్టీయూలో బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్





**రామగిరి మార్చి 06 నవభూమి:**–మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కళాశాల ఆవరణలో ని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో అలుమిని క్రికెటర్లు, కళాశాల యాజమాన్య సహాయంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న టీంల సభ్యులను ప్రిన్సిపాల్ పేరుపేరున పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా తటస్థ ఎంపైర్ లతో మ్యాచ్ నిర్వహించాలన్నారు. టీంలను పంపించిన కళాశాలల యాజమాన్యాలకు ప్రిన్సిపాల్ కృతజతలు తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న టీంలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, చక్కటి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 12 టీంలు టోర్నమెంట్లో పాల్గొంటున్నాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ఉచిత వసతి తో పాటు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, ఎఇఇ ప్రభాకర్, కాంట్రాక్టర్ శ్రావణ్, పిడి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భీమారంలో బీజేపి ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 06 (నవభూమి):**–భీమారం లో ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య లు విజయం సాధించిన సందర్భంగా భీమారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు  బోర్లకుంట శెంకర్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి  ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని  విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూర్ ఎమ్మెల్యే కంటిస్టెడ్ అభ్యర్థి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, చెన్నూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేశ్, బీజేపి సీనియర్ నాయకులు కాసెట్టి నాగేశ్వర్ రావ్,రాగ మండల ఇంచార్జీ ఆలం బాపు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాడెం శ్రీనివాస్, ఆవిడపు సురేష్, సెగ్గెం మల్లేష్, గజ్జెల సురేష్, అనపర్తి రజమల్లయ్య, ఆకుదారి శెంకర్, దుర్గం జెనార్ధన్, దుర్గం కత్తెరసాల, ఆకుదారి చెంద్రయ్య, మల్లేష్, మంతెన సుధాకర్ దుర్గం వినోద్, మేడి విజయ, సుధాకర్ రెడ్డి, చల్ల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎమ్మెల్సీలు గెలుపుతో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు





**చేగుంట మార్చి ఏడు నవభూమి :**– తెలంగాణలో టీచర్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలిచిన సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మండల పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అలవి గాని హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇచ్చిన హామీలను తుంగలో దొరికి అబద్దాలు ప్రచారం చేయడం వల్లనే గురువారం రోజున ఉత్తర తెలంగాణలోని 13 జిల్లాల ప్రజలు 33 ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో, ఆరు ఎంపి స్థానాల్లో, 277 మండలాల్లో బిజెపికి స్పష్టంగా ఓట్లు వేసి కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని పట్టభద్రుల స్థానాన్ని బిజెపికి కట్టబెట్టారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జండా ఎగరవేస్తుందని వారన్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్ర్యమంలో మండల అధ్యక్షుడు చింతల భూపాల్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు భిక్షపతి, విహెచ్పీ ఖండ ప్రముఖ్ సురేష్, మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, టెలికం మెంబర్ బాలచందర్, నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సీనియర్ నాయకులు హరిశంకర్, వేను తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి మనవడికిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 6( నవ భూమి):** రాయపర్తి మండలం గన్నరం గ్రామానికి చెందిన తన మిత్రుడు ఎండీ యాకూబ్ మనుమడు పుట్టినరోజు వేడుకలు అన్నారం దర్గా లో జరుగగా, ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధుల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన.ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నరు.

## గురువు దశ దిన కర్మలో పాల్గొన్న విద్యార్థులు



**రాయపర్తి మార్చి 6 (నవభూమి ):**రాయపర్తి మండల కేంద్రంలోని జెడ్పిఎస్హెచ్ పాఠశాలలో నిరవధికంగా 16 సంవత్సరాల విద్యా బోధన చేసి ఎంతోమంది జీవితాలను మార్చిన ఉపాధ్యాయుడు పరాశర మురళీ మనోహర స్వామి యొక్క శిష్యులు( 1972 -73) బ్యాచ్ విద్యార్థులు తమకు 70 సంవత్సరాల వయస్సు దాటిన గురువు దశదినకర్మలో పాల్గొని వారి బోధనలను వారి సేవలను గుర్తుకు తెచ్చుకొని కన్నీటిపర్యం చెందారు. బుధవారం రోజు ముల్కనూరు గ్రామంలో పరాశర మురళీ మనోహర స్వామి దశదిన కార్యక్రమం లోపల పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచిన రాయపర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాల 1972 73 బ్యాచ్ వారలు శ్రీ బొజ్జ వెంకటేశ్వర్లు , శ్రీ సమ్మెట భద్రయ్య , ఎండి సాధిక్ , వడిచర్ల కుమారస్వామి గడ్డల సోమేశ్వర్ గారు ఎనగందుల శ్యాంసుందర్ . పాల్గొనడం జరిగినది.

## ఘనంగా శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవం

**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం లో గల శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్, ప్రసాద్, నాని, నాగేశ్వరరావు, కృష్ణం రాజు, కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు



# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

■ సీనియర్ నాయకురాలు లావణ్య





**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 6:** మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడానికి కృషి అల్వాల్ సీనియర్ నాయకురాలు పిలుపునిచ్చారు . గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం అల్వాల్ లోని ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమములో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షుడు జన్మ అశోక్ రెడ్డి సి ఎల్ యాదగిరి రాజసింహారెడ్డి నాగేశ్వరరావు బలవంత రెడ్డి పాల్గొన్నారు వారు మహిళా శక్తి గురించి మాట్లాడుతూ పురుషులతో సమానంగా దేని లో తక్కువ కాదని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించ గలుగుచున్నామని తెలియ చేశారు ఈ సందర్భంగా మహిళా శక్తి గురించి కొన్ని విషయాలు మీతో పంచుకొనుచున్నాను ముఖ్యంగా మనందరికీ తెలిసిన సామెత ఎక్కడ స్త్రీలు పూజింపబడుతా రో అక్కడ దేవతలు ఉంటారు అని అంటారు కానీ నేటి సమాజంలో మనం చూస్తున్న మన స్త్రీల సమాజంపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలు ఘోరమైన సంఘటన చూచినప్పుడు మనకెంతో ఆందోళన కలుగుచున్నదని ఆందోళన వ్యక్తం చేశారు . నేటి మన సమాజంలో సగభాగమైన మహిళా శక్తి వికాసమే మన అభివృద్ధికి మూలం ఇదే నినాదంతో మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం సమాజంలో స్త్రీలు తమ సొంత శక్తితో అభివృద్ధి చెంది తమకున్న ఆత్మ గౌరవంతో సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినాడే మన దేశ ప్రగతి ముందుకు సాగిపోగలదని చెప్పారు. విద్య వైద్య వ్యాపారం క్రీడలు బ్యాంకింగ్ టెక్నాలజీ రాజకీయాల్లో మొదలగు రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన నాడే నిజమైన అభివృద్ధి సాధించగలుగుతాము పురుషులతో సమానంగా తామేమి తక్కువ కాదని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నాడే మనమెంతో పురోగతి సాధించగలమని వివరించారు. మహిళలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా సమాజంలోనికి వచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని నా ఆకాంక్ష దీనికి మన సమాజంలో ఉన్న మహిళలందరూ కూడా అభివృద్ధి వైపు ముందుకు రావాలని కోరుకుంటున్నాని చెప్పారు. ప్రత్యేకంగా మన నియోజకవర్గంలో ఉన్న ప్రతి మహిళ తన శక్తితో అభివృద్ధి చెంది మన దేశ ప్రగతిలో పాలు పొందాలని నా మనవి అందుకు మన రథసారథులైన ఇందిరా గాంధీ గారు సోనియా గాంధీ ఎంతో ఆదర్శం వారి ఆదర్శాలను పాటించి మన దేశ అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు లావణ్య కామేశ్వరి పద్మ విమల దేవి విజయ నిర్మల కవిత రమాదేవి కిట్టి పార్టీ సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణలో దూసుకుపోతున్న కమలం

■ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు భిక్ష పతియాదవ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 6:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో బిజెపి ఎక్కడ ఉంది అనే వాళ్లకి కర్రు కాచి వాత పెట్టిన ఓటర్లు తెలంగాణ శాసన మండలకి జరిగిన పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులైన మల్కా కొమురయ్య మరియు చిన్న మైల్ అంజిరెడ్డి ఉత్తర తెలంగాణలోని రెండు కీలక ఎమ్మెల్సీ గెలిసి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యామ్న రాజకీయ శక్తిగా ఎదిగిందని చాటిచెప్పారు బూటకపు ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఓడిపోతే ఈవీఎంల పైన విశ్వాసం లేదని ప్రకటించే కుహన రాజకీయవాదులు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పైన ప్రజలలో నమ్మకాన్ని కోల్పోవడమేనని కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలలో డబ్బుల కట్టలతో పనిచేసే రాజకీయ నాయకులు ఉంటే భారతీయ జనతా పార్టీలో దేశం కోసం, ధర్మం కోసం సిద్ధాంతం కోసం పనిచేసే కాషాయ జండా కార్యకర్తలు ఉన్నారని రాబోయే రోజుల్లో జరిగే కార్పొరేషన్ మరియు స్థానిక సంస్థలకు సంబంధించిన ఏ ఎన్నికల్లో నైనా భారతీయ జనతా పార్టీ కాషాయ జెండాను ప్రతి ఊళ్లో ఎగరవేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ ఆమోదిస్తున్నారని అలాగే నిజాంపేట కార్పొరేషన్ లో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయమని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ధీమా వ్యక్తంచేశారు

# స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి అభినందనీయం

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్‌పల్లి, మార్చి 06, (నవభూమి ప్రతినిధి) :** స్వయం ఉపాధి ద్వారా పది మందికి ఉపాధి అందించడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బాలానగర్ డివిజన్ కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేంద్ర కృష్ణ ఏర్పాటు చేసిన గోకుల్ పాల కేంద్రాన్ని గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి ఎంచుకున్న రాజేంద్ర కృష్ణను అభినందించి, కష్టమర్లకు కల్తీ లేని పాలను అందిద్దామన్న మంచి ఉద్దేశంతో, రాజేందర్ కృష్ణ మొదలుపెట్టిన ఈ పాల కేంద్రం లోని సేవలను కాలనీ ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. రాజేంద్ర కృష్ణ వ్యాపారానికి సహకరించి అభివృద్ధి పరచాలన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు ని రాజేంద్ర కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు రమేష్, లక్ష్మణ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, మహిళా మోర్చా నాయకులు శివరంజని, వాణి నాయుడు, రూప, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, పాశం శ్రీనివాస్, సిద్దు, గణేష్ ,సమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.